## 2వ రోజు

## లేఖనం: ద్వితీయోపదేశకాండము 8:1-18

పేరు : ______________________________

తేదీ: ______________________________

**మననం చేసుకోవాల్సిన లేఖన భాగం**

**ద్వితీయోపదేశకాండము 8:2**

మన గతం ఒక సాక్ష్యం. మన వర్తమానం ఒక అవకాశం. మన భవిష్యత్తు ఒక బాధ్యత.

మన జీవిత కథ ఇంకా ముగియలేదు.

**1. దేవుని వాక్యాన్ని గుర్తుచేసుకోండి**

ద్వితీయోపదేశకాండము 8:1-18. అరణ్య ప్రయాణంలో దేవుడు చూపిన విశ్వసనీయతను మోషే ఇశ్రాయేలీయులకు గుర్తుచేశాడు, అలాగే వారు మంచి దేశంలోకి ప్రవేశించినప్పుడు ఆయనను మర్చిపోవద్దని హెచ్చరించాడు.

**A. అరణ్య ప్రయాణంలో దేవుడు తన ప్రజలకు ఏమి సమకూర్చారు?**

**B. 11-18 వచనాల ప్రకారం, ప్రజలు అన్నీ కలిగి ఉన్నప్పుడు ఎలాంటి ప్రమాదం తలెత్తవచ్చు?**

**C. దేవుని స్వభావం గురించి ఈ లేఖన భాగం మీకు ఏమి బోధిస్తోంది?**

**2. మీ ప్రయాణాన్ని గుర్తుచేసుకోండి**

⇒ దేవుని విశ్వసనీయత అనేది కేవలం మనం చదివి తెలుసుకునే విషయం మాత్రమే కాదు. మన సొంత జీవితాల్లో మరియు కుటుంబాల్లో ఆయన చూపిన కృపను కూడా మనం గుర్తుచేసుకోవచ్చు.

⇒ దేవుని విశ్వసనీయతకు సంబంధించిన మూడు సాక్ష్యాలను రాయండి. అవి చిన్నవి కావచ్చు లేదా గొప్పవి కావచ్చు.

ఉదాహరణకు: నెరవేరిన ప్రార్థన, దేవుడు సమకూర్చిన అవసరత, కష్టకాలంలో లభించిన బలం, లేదా మీరు క్రీస్తును మొదట తెలుసుకున్న విధానం.

1. ______________________________

2. ______________________________

3. ______________________________

3. మీ హృదయాన్ని పరిశీలించుకోండి

⇒ దేవుడు ఇచ్చే బహుమానాలు మంచివే, కానీ అవి ఎప్పటికీ దేవుని స్థానాన్ని ఆక్రమించకూడదు.

⇒ **దేవునితో మీకున్న సంబంధం మరియు మీ ఏకాగ్రత కోసం తరచుగా పోటీపడే ఆశీర్వాదం, బాధ్యత లేదా ధ్యాస మళ్లించే అంశం ఏది?**

⇒ **క్రీస్తును కేంద్రంగా ఉంచుకుంటూనే, దేవుడు అనుగ్రహించిన దీవెనలను ఆస్వాదించే మార్గం ఏమిటి?**

**4. ఈరోజు నేను మా పిల్లలకు దేవుడు నన్ను ఎలా రక్షించారు/ ఆశీర్వదించారు/ స్వస్థపరిచారు అని వివరిస్తాను**

**5. నా ప్రార్థన**

తండ్రీ, వీటి కోసం నీకు కృతజ్ఞతలు.

ప్రభువా, ఈ ఈ విషయంలో నేను నిన్ను నిర్లక్ష్యం చేస్తున్నాను.

ఈ నలభై రోజుల కాలంలో, నాకు ఈ ఈ సహాయం చేయమని నిన్ను వేడుకుంటున్నాను.

**గుర్తుంచుకోవాల్సిన సత్యం: ఇంత కాలం మనల్ని పోషించి ఆశీర్వదించిన దేవుడు, ఈ రోజు మన కృతజ్ఞతకు, విశ్వాసానికి మరియు విధేయతకు అర్హుడు.**